మహిళా సంక్షేమానికి కృషి..

మహిళా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నదని వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్, కాంగ్రెస్ నేత పట్నం సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. ప్రతి మహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకం అందించే లక్ష్యంతో పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్‌నగర్‌లో డివిజన్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ పూజిత గౌడ్, పార్టీ నేతలతో కలిసి సునీతారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెరిపేటి జైపాల్, రఘునందన్‌రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు, సంజీవరెడ్డి, వీరేందర్, సాంబశివరావు, మారెళ్ల శ్రీనివాస్, ఇలియాస్, షరీఫ్, సురేశ్, ఏకాంత్ గౌడ్, యాదగిరి, బసంత్‌రాజు, జయమ్మ, సునీతారెడ్డి, నాగమణి, కల్పన, శిరీష, శ్రీదేవి, వసంత, శ్రీలక్ష్మి, మౌనిక, లీల, పద్మావతి పాల్గొన్నారు. –మియాపూర్, మార్చి 7

సమాజంలో అందరూ సమానులే

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 7 : సమాజంలో స్త్రీ పురుష బేధాలు లేవని అందరు సమానులేనని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. గురువారం వసంతనగర్ మహిళ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో ఆమె..

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

శేరిలింగంపల్లి, మార్చి 7: గచ్చిబౌలిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథమ్)లో గురువారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెస్టిన్ హోటల్ హెచ్‌ఆర్ అండ్ ట్రెయినింగ్ మేనేజర్ రోమి పట్రనబిస్, హోటల్ రూమ్స్ డివిజన్ మేనేజర్ యోజన్ గంధా దాస్, వన్ ట్రావెల్ పార్క్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ పార్ట్‌నర్ అండ్ సీఈవో హర్ష అన్నపరెడ్డి, వన్ ట్రావెల్ పార్క్ మేనేజర్ శ్వేత, పేజ్ 3 ఎంటర్‌టెయిన్‌మెంట్స్ బిజినెస్ పార్ట్‌నర్ తులసిధర్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంత ముందుకు సాగాల్సిన అవసరంగా వారు మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాల్లో పురుషులతో పోటీ పడుతున్నప్పటికీ హోటల్ రంగంలో ఈ శాతం తక్కువగా ఉందని, ఈ రంగంలోనూ మహిళలు మరింత ఉందన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నిథమ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్‌వీ విజయలక్ష్మి, ఫ్యాకల్టీ ఆర్తి పాటిల్, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిథమ్‌లో మహిళా దినోత్సవంలో పాల్గొన్న మహిళలు

ఎస్ఎల్‌జీ వైద్యశాలలో..

మహిళలు ఆర్థికాభివృద్ధితో పాటు ఆరోగ్యంపై నా దృష్టి పెట్టాలని ఎస్ఎల్‌జీ ఆస్పత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డీవీఎస్ సోమరాజు పేర్కొన్నారు. గురువారం బాచుపల్లిలోని వైద్యశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మహిళా డాక్టర్లు, ఇతర సిబ్బందితో కలిసి కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. తమ వైద్యశాలలో మహిళలు రూ.999 మాత్రమే చెల్లించి పలు రకాల వైద్య పరీక్షలు చేయించుకోవచ్చునని తెలిపారు. మహిళా దినోత్సవం ప్రత్యేక కానుకగా దీన్ని మహిళలకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

– దుండిగల్,మార్చి7

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కొండాపూర్‌లోని 8వ పోలీసు బెటాలియన్‌లో కమాండెంట్ సీ సన్నీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బెటాలియన్ అధికారులు, సిబ్బందితో కలిసి పలువురు మహిళలను ఘనంగా సత్కరించారు.

– కొండాపూర్, మార్చి 7

ఉచిత వైద్య శిబిరం..

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యువ శక్తి మహిళా మండలి ఆధ్వర్యంలో మల్లారెడ్డి దవాఖాన సౌజన్యంతో ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ పీజేఆర్‌నగర్‌లో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ మాట్లాడుతూ.. మహిళలు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలి ప్రతినిధులు గణిత, మాధురి, సరిత, వాసంతి, రాధిక, విజయ్‌కుమార్, మధుబాబు, పార్టీ నేతలు కాశీనాథ్, భాస్కర్, యాదగిరి పాల్గొన్నారు.

– మియాపూర్, మార్చి 7

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీనగర్ శ్రీనిధి స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'హంగామా మస్తీ – ఉమెన్స్ డే' కార్యక్రమానికి కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

– కొండాపూర్, మార్చి 7

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

ఆల్విన్ కాలనీ డివిజన్ సాయి చరణ్ కాలనీకి చెందిన సుబ్బారావుకు అత్యవసర వైద్య సేవల నిమిత్తం సీఎం సహాయనిధి పథకం కింద మంజూరైన రూ.60,000 ఆర్థిక సాయం చెక్కును ఎమ్మెల్యే గాంధీ గురువారం తన నివాసంలో బాధిత కుటుంబానికి అందించారు.

మియాపూర్, మార్చి 7

క్రీడాకారిణిని అభినందించిన ఎమ్మెల్యే..

మియాపూర్, మార్చి 7: పుదుచ్చేరిలో నిర్వహించిన ఫస్ట్ ఖేలో ఇండియా ఉమెన్స్ తైక్వాండో లీగ్ 2023-24 ఫేజ్ 3లో 51 కిలోల విభాగంలో వివేకానందనగర్ డివిజన్ ఛాంపియన్స్ మార్షల్ అకాడమీకి చెందిన విద్యార్థిని నాగసాయి హర్షిక బంగారు పతకం సాధించింది. ఈ మేరకు గురువారం సాయంత్రం సదరు క్రీడాకారిణిని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోచ్ మధుసూదన్, తల్లిదండ్రులు పవన్‌కుమార్, ఈశ్వరి పాల్గొన్నారు.

బ్లాక్‌మార్కెట్‌కు రేషన్ బియ్యం.. పట్టుబడ్డ నిందితుడు

జగద్గిరిగుట్ట, మార్చి 7: పేదలకు అందిస్తున్న రేషన్‌బియ్యాన్ని బ్లాక్‌మార్కెట్‌కు తరలిస్తున్న వ్యక్తి పట్టుబడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలమేరకు .. యాదాద్రి భువనగిరిజిల్లా బొమ్మలరామారం మండలం గోవిందాండా చెందిన మేడావత్‌నవీన్ (22) కొంతకాలంగా రేషన్ బియ్యం సేకరిస్తున్నాడు. వాటిని మెదక్ తరళించి బ్లాక్‌మార్కెట్‌లో అధికధరకు అమ్ముకుంటున్నాడు. సమాచారం అందుకున్న బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు గురువారం ఆల్విన్‌కాలనీ సమీపంలో పట్టుకున్నారు. రవాణాకు ఉపయోగిస్తున్న ఆటోతోపాటు 59 బస్తాల్లోని 2,480కేజీల బియ్యం స్వాధీనం చేసుకున్నారు. సంఘటనలో నవీన్ పట్టుబడగా మరో నిందితుడు మెదక్‌కు చెందిన గోపాల్ పారిపోయాడు. ఈమేరకు జగద్గిరిగుట్ట పోలీస్టేషన్‌లో కేసు నమోదైంది.

శాంతి సరోవర్‌లో జ్యోతిర్లింగాల దర్శనం

శేరిలింగంపల్లి, మార్చి 7: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ క్యాంపస్‌లో రామేశ్వర్ దర్శన్ పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10వ తేదీ వరకు ద్వాదశ జ్యోతిర్లింగ దర్శనం ఉంటుందన్నారు. అలాగే నిత హారతి, ఎగ్జిబిషన్, ఆధ్యాత్మిక ప్రసంగాలు ఉంటాయని భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొనవచ్చని తెలిపారు. అలాగే మహాశివరాత్రి శుక్రవారం రాత్రి జాగరణ కూడా ఉంటుందని తెలిపారు. ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకోలేనివారు క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన జ్యోతిర్లింగాలను దర్శించుకోవచ్చని అన్నారు.

కార్మికులకు అండగా ఉంటా

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 1 : కష్టపడి పనిచేసే కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని కార్మికుల హక్కుల కోసం పోరాడతానని బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నాయకుడు రవిసింగ్ అన్నారు. నగరంలోని రాజేందర్‌నగర్ పారిశ్రామిక వాడలోని రెడీ మిక్స్ లారీ ఓనర్ రాకేష్‌రెడ్డి వద్ద తాజావుద్దీన్, రాజ్‌కుమార్, రాజారంరావు అనే ముగ్గురు కార్మికులు లారీ డ్రైవర్లుగా పనిచేసి మానేశారు. వారికి రావల్సిన జీతం డబ్బులను ఇవ్వడంలో రాకేష్‌రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరించగా.. బాధితులు కార్మిక సంఘం నాయకుడు రవిసింగ్‌ను ఆశ్రయించారు. దీంతో రవిసింగ్ రెడీమిక్స్ లారీ ఓనర్‌తో మాట్లాడి వారికి రావాల్సిన జీతం డబ్బులను ఇప్పించాడు. ఒక్కొకరికి రూ.20వేల చోప్పన ముగ్గురికి కలిపి రూ.60 వేలు ఇప్పించడంతో కార్మికులు రవిసింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాసాచారి, మనోజ్‌కుమార్, అనీల్‌కుమార్, సుదర్శన్, జగన్ ఉన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

అల్లాపూర్,మార్చి7: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి చెన్నారెడ్డి అన్నారు. వంశీ మోహన్‌రెడ్డి ముందుకు వచ్చి పురాతన గణపతి ఆలయ పునర్నిర్మాణానికి పునుకున్నారు. ఈ సందర్భంగా గురువారం ఆలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమంలో చింతపల్లి మోహన్‌రెడ్డి, శోభారెడ్డి, సాయి కనిష్టారెడ్డి, జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మి గణపతి హోమం, లక్ష్మి హోమం, చండీ హోమం, కలుశస్థాపన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి.శ్రీధర్‌రెడ్డి, రవిశంకర్, శాంతి పాల్గొన్నారు.

రంజాన్ ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్ష ..

పేట్ బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో అధికారులకు పలు సమస్యలను విన్నవిస్తున్న ముస్లిం–మైనార్టీ మత పెద్దలు

కుత్బుల్లాపూర్,మార్చి7: రాబోయే రంజాన్ మాసం ప్రార్థనలకు ఇబ్బందులు లేకుండా సకల వసతులను కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధికారులను ఆదేశించారు. గురువారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయా విభాగాల అధికారులతో పాటు మసీద్, ముస్లిం మత పెద్దలతో పాటు కమిటీల ప్రతినిధులతో మౌలిక సదుపాయాల కల్పన కోసం సమీక్ష సమావేశం నిర్వహించారు. వీధిదీపాలు, తాగునీరు, రోడ్ల మరమ్మతులు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలపై మత పెద్దలు తీసుకొచ్చిన పలు అంశాలను అధికారులతో చర్చించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు, మత పెద్దలు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసిన ప్రజలు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. గాజులరామారం డివిజన్ లాల్ సాహెబ్‌గూడకు చెందిన ఎస్పీఆర్ సొసైటీ, శ్రీరామ్‌నగర్–ఏకు చెందిన నూతన వెల్ఫేర్ కమిటీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రతినిధులను అభినందించారు.

శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణం

స్వామివార్లకు కల్యాణంలో భక్తులు

బాలానగర్, మార్చి 7 : మహాశివరాత్రి పండుగను పురస్కరిచుకొని ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శివాలయంలో మల్లికార్జునస్వామి, భ్రమరాంభిక దేవిల కల్యాణం శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రాము ముదిరాజ్, సభ్యులు సత్యనారాయణ, శివశంకర్‌గౌడ్, రామకృష్ణ, జయమ్మల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్, ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దాపురం కృష్ణాగౌడ్, బీజేపీ నాయకుడు కంచి మహేందర్, మాజీ కౌన్సిలర్ కె. రమేశ్‌లు స్వామి వారి కల్యాణానికి హాజరై స్వామివార్లను దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

శివరాత్రి పూజ..

కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్‌లో ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో త్రిమూర్తి శివజయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం కాలనీలో ప్రజల దర్శనార్థం ఏర్పాటు చేసిన జ్యోతిర్లింగాన్ని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు శేఖర్‌రెడ్డి, కోదండరామయ్య, సంస్థ సభ్యులు సబ్బారావు, పద్మ, నంబియార్, గుప్తా, మధు, మల్లారెడ్డి, జ్యోతి ఉన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 7

ఆస్తి పన్ను బకాయిలపై కేంద్ర రాష్ట్ర సంస్థలకు నోటీసులు

మియాపూర్, మార్చి 7: శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ఆస్తి పన్ను బకాయిలు కోట్లలో పేరుకుపోవటంతో.. వాటి వసూళ్లు పన్ను విభాగం సిబ్బందికి ఛాలెంజింగ్‌గా మారుతోంది. ఉన్నత స్థాయి నుంచి వంద శాతం బకాయిలను వసూలు చేయాల్సిందేనని హుకుం జారీ చేయటంతో.. కసరత్తులు ప్రారంభించారు. అయితే కోట్ల మేర పేరుకుపోయిన బకాయిలలో ప్రయివేటు వ్యాపార వాణిజ్య సంస్థలే కాకుండా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు సైతం ఉండటంతో.. వాటిపైనా కఠిన వైఖరినే అవలంభించాలని నిర్ణయించారు. ఈ మేరకు జోన్ పరిధిలోని చందానగర్ సర్కిల్ పరిధిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థల బకాయిల చిట్టాను ఇప్పటికే తయారు చేసిన అధికారులు వాటికి శ్రీముఖాలు సైతం జారీ చేస్తున్నారు. ఈ సర్కిల్ పరిధిలోని నాలుగు వార్డుల నుంచి రూ.24 కోట్ల మేర వడ్డీ మాఫీ అనంతరం.. ఇంకా రూ.41 కోట్ల మేర బకాయిలు వసూలు కావాల్సి ఉన్నది. ఇందులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నుంచే రూ.5 నుంచి రూ.8 కోట్ల మేర బకాయిలున్నట్లు సర్కిల్ పన్ను విభాగం అధికారులు లెక్కలు తేల్చారు. సర్కిల్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తాజాగా గురువారం నుంచే ఆయా ప్రభుత్వ సంస్థలకు నోటీసుల జారీని ప్రారంభించారు. ప్రధానంగా ఏకకాలంలో బకాయిల చెల్లింపునకు బల్దియా ఓటీఎస్‌ను ఈ నెలాఖరు వరకు అమలు చేయనున్నది. ఆస్తిపన్ను బకాయిదారులు తమ పన్ను బకాయిలను ఈ నెలాఖరులోగా ఓటీఎస్ ద్వారా చెల్లించి వడ్డీలో 90 శాతం రాయితీ పొందాలని చందానగర్ సర్కిల్ డీసీ వంశీకృష్ణ కోరారు.

IN THE COURT OF THE HON'BLE Vth ADDITIONAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT AT L.B.NAGAR

I.A. No. 118 of 2019 in O.S. No. 839 of 2008

Between
M/s. Srisairam Projects Limited represented by its Managing Director
...Petitioner/Plaintiff
And
Sri Sudesh Singh and Others
...Respondents/Defendants

To
1. **Sudesh Singh,** S/o. Sardar Singh R/o. H.No. 8-1-410, Alijapur, Golconda, Hyderabad
2. **Lakhan Singh,** S/o. Raju Singh R/o. H.No.1-37, Nankramguda Village, Serilingamapally Municipality, RR Dist
3. **Raju Singh,** S/o. Sajjan Singh R/o. H.No. 1-37, Nankramguda Village, Serilingamapally Muncipality, RR Dist
4. **G. Gopalji,** S/o. Sri Nageshwar Rao R/o. H.No:13-3-748/A/2, L.N. Nagar, Jiyaguda, Hyderabad
5. **Mr. K. Vijay Kumar Chanakya** S/o. Sri K.Bhaskar Rao. R/o.Plot No.25, Prashasan Nagar, Road No.72, Jubilee Hills. Hyderabad
6. **Mr. Narasimha,** S/o. Not Known, R/o. 1-8-700/44, Nallakunta, Hyderabad

..Respondents/Defendants

Please take notice that the Petitioner/Plaintiff herein has filed the suit O.S. No. 839 of 2009 for declaration and consequential injunction. The suit was dismiss for default. The Petitioner/Plaintiff has also filed the above LA. No. 118 of 2019 under order 9 rule 9 of CPC to restore the suit on its original position and the same is now coming up for your appearance and counter if any. The above IA now stands posted on 18-03-2024 for your appearance either through your Counsel or in person. If you fail to attend the above court on 18-03-2024 at 10.30 A.M, the matter will be decided in your absence.

(By Order of the Court)

Sd/- M/s. D. Madhava Rao
Advocates
Plot No. 41, Ishaq Colony, Near AOC, Wellington Road, Secunderabad

మార్పు అనేక అవకాశాలను కల్పిస్తుంది

పలువురు మహిళలకు ఉత్తమ సేవా పురస్కారాలను అందజేసిన సైయెంట్ గ్రూప్ వ్యవస్థాపకుడు బీవీఆర్ మోహన్‌రెడ్డి

మాదాపూర్, మార్చి 7: మార్పు అనేది అనేక అవకాశాలను కల్పిస్తుందని సైయెంట్ గ్రూప్ వ్యవస్థాపకుడు బీవీఆర్ మోహన్‌రెడ్డి అన్నారు. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో గురువారం హై బిజ్ టీవీ ఆధ్వర్యంలో ఉమెన్స్ లీడర్‌షిప్ అవార్డ్స్ 2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైయెంట్ గ్రూప్ వ్యవస్థాపకుడు బీవీఆర్ మోహన్‌రెడ్డి విచ్చేసి సుచిరిండియా సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ లయన్ డాక్టర్ కిరణ్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఇందులో మొత్తం 17 కెటగిరీల్లో ఉత్తమ సేవలను అందించిన మహిళలను గుర్తించి వారికి పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలు హాస్పిటల్స్, మీడియా, బేకరీ, డయాగ్నొస్టిక్స్ సెంటర్‌లకు చెందిన ప్రతినిధులు ఉన్నారు.

మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం

మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ రోనాల్డ్ రాస్‌తో స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్, మార్చి 7 : నగరాభివృద్ధిలో బల్దియాది కీలక పాత్రని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా మౌలిక వసతులను మరింతగా పెంచేలా ప్రాతినిధ్యం వహించాలన్నారు. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా నియామకమైన అనంతరం తొలిసారిగా జరిగిన స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంలో శ్రీకాంత్ పాల్గొన్నారు.

నీటిని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

అల్లాపూర్,మార్చి7: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని కాముని చెరువు పరిసరప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా బోర్లు వేసి అపరిశుభ్రమైన నీటిని తరలిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ ఏఈ లక్ష్మినారాయణ అన్నారు. గురువారం మూసాపేట సర్కిల్–23 జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ మల్లేశ్వర్, కూకట్‌పల్లి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జలమండలి అధికారుల ఆధ్వర్యంలో కాముని చెరువులోఅక్రమంగా వెలసిన బోర్లను తొలగించి మట్టితో పూడ్చేశారు.

డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తా..

బాలానగర్, మార్చి 7 : డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తానని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని నర్సాపూర్ చౌరస్తా సమీపంలోని ఎల్‌వీసీ భవనం నుంచి ప్రధాన రహదారి వరకు డ్రైనేజీ పనులకు కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ ఖాజా, కృష్ణమూర్తి, ఎలిజాల యాదగిరి, రామేశ్వర్, జలమండలి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభినందన..

బాలానగర్ డివిజన్ ఇందిరానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులను గురువారం డివిజన్ పరిధిలోని వినాయక్‌నగర్‌లో కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు గిరి సాగర్, ప్రధాన కార్యదర్శి అర్జున్, కోశాధికారి రాజు ముదిరాజ్ పాల్గొన్నారు.

కూతురును పరీక్షకు తీసుకెళ్తుండగా ప్రమాదం..

వ్యక్తికి తీవ్రగాయాలు

దుండిగల్, మార్చి7: ఓ వ్యక్తి తన కూతురుని బైక్‌పై పరీక్షకేంద్రానికి తీసుకు వెళ్తూ అదుపుతప్పి కిందపడటంతో తలకు, అర చేతికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్‌కు చెందిన రామకృష్ణ(47)కూతురు ఇంటర్మీడియట్ చదువుతుండగా బాచుపల్లిలో ఓ ప్రైవేట్ కళాశాలలో ఎగ్జాం సెంటర్ పడింది. దీంతో గురువారం ఉదయం రామకృష్ణ తన కూతురిని బైక్‌పై ఎక్కించుకుని పరీక్షాకేంద్రానికి వస్తుండగా బాచుపల్లిలోని కౌసల్యకాలనీ సూర్యస్కూల్ రోడ్డులో బైక్ అదుపుతప్పి కిందపడటంతో తలకు, అరచేతికి తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే అతన్ని స్థానికులు చికిత్స కోసం వైద్యశాలకు తరలించారు. కాగా ఈ ప్రమాదంలో రామకృష్ణ కూతురు స్వల్పగాయాలతో బయటపడింది.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జడ్పీకి వినతి

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 7 : : జీహెచ్ఎంసీ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాషకు తెలంగాణ మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మిక సంఘం నేతలు వినతి పత్రాన్ని ఇచ్చారు. కార్మికుల సమస్యలను తెలుసుకున్న జడ్పీ... వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నీలం చిరంజీవి, యాదగిరి, వెంకటేశ్, సాయికుమార్, లక్ష్మీపవన్, సూర్యప్రకాశ్ తదితరులు ఉన్నారు.

BUILDERS & DEVELOPERS
మా విలువైన కస్టమర్లకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
మహా శివరాత్రి శుభాకాంక్షలు
RK Infra
Sy.No. 350, Pragathinagar, Bachupally